336)దేసాళం/కల్యాణి

ప॥ ఎక్కడ చూచిన వీరే యింటింటముంగిటను।పెక్కుచేతలు సేసేరు పిలువరే బాలుల॥

చ॥ పిన్నవాడు కృష్ణుడు పెద్దవాడు రాముడు।వన్నె నిద్ద రమడలవలె నున్నారు।
వెన్నలు దొంగిలుదురు వీడువాడు నొక్కటే।పన్నుగడై వచ్చినారు పట్టరే యీ బాలుల॥

చ॥ నల్లనివాడు కృష్ణుడు తెల్లనివాడు రాముడు।అల్లదివో జోడుకోడెలై వున్నారు।

******************************************************************************



******************************************************************************

వెల్లసిరై తిరిగేరు వేరు లేదిద్దరికిని।పెల్లుగ యశోద వద్ద బెట్టరే యీబాలుల॥

చ॥ రోల జిక్కె నొకడు రోకలి వట్టె నొకడు।పోలిక సరి బేసికి బొంచి వున్నారు।
మేలిమి శ్రీవేంకటాద్రి మించిరి తానే తాపై।ఆలించి నెవ్వరి నేమి ననకురే బాలుల॥